క్లుప్తంగా

21నుంచి గ్రామసభలు

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా ఈ నెల 21నుంచి 24వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న జలాల్‌పురం, మెహర్‌నగర్, గౌస్‌కొండ, పెద్దరావులపల్లి, సాయినగర్, జగత్‌పల్లి, 22న పెద్దగూడెం, జూలూరు, కనుముకుల, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, 23న కప్రాయిపల్లి, రామలింగంపల్లి, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం, అంతమ్మగూడెం, 24న శివారెడ్డిగూడెం, భీమనపల్లి, ఇంద్రియాల, పిలాయిపల్లి, దేశ్‌ముఖి గ్రామాల్లో గ్రామ సభలుంటాయని తెలిపారు.

మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఈ నెల 21 నుంచి వార్డు సభలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ తెలిపారు. ఈ నెల 21న 5వ, 6వ,10వ వార్డులలో, 22న 4వ, 7వ, 11వ వార్డులలో, 23న 3వ, 8వ,12వ వార్డులలో, 24న 1వ, 2వ, 9వ,13వ వార్డులలో సభలుంటాయని తెలిపారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతారన్నారు. అనంతరం మండలంలోని దాచారం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారన్నారు.

బాధ్యతల స్వీకరణ


నాగుల ఉపేందర్

మోటకొండూర్: మండల ఎస్ఐగా నాగుల ఉపేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై పాండు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేందర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు సహకరించాలని కోరారు.

చెన్నకేశ్వరస్వామి ఆలయ అధ్యక్షుడిగా రమేష్


గుండ్ల రమేశ్‌గౌడ్

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లోని శ్రీ చెన్నకేశ్వరస్వామి దేవాలయ కమిటీని ఆదివారం కౌన్సిలర్లు దారెడ్డి మంజుల, వేణురెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా గుండ్ల రమేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు మునుకుంట్ల చంద్రమౌళి, కార్యదర్శి కొండమడుగు బీమయ్య, సభ్యుడు మోడెపు అశోక్, మాజీధర్మకర్తలు ఉడుగు శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

పెద్ద పలుగుతండాలో వైద్యశిబిరం

బీబీనగర్ : మండలంలోని పెద్ద పలుగుతండాలో ఆర్కే మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బానోతు లక్ష్మణ్, బానోతు శ్రీను, శివరాం పాల్గొన్నారు.

జలీల్ పురాలో..

భువనగిరిటౌన్ : పట్టణంలోని జలీల్ పురాలో ఈబీఆర్ నర్సింగ్ హోం, భువనగిరి ఖదీం జామియా ఇస్లామీయ అరేబియా పాఠశాలల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరీ, డాక్టర్ అనురాధ డాక్టర్ బలరాం, స్కూల్ కమిటీ ప్రధాన కార్యదర్శి కజం అహమ్మద్, కోశాధికారి అబ్దుల్ రహీముద్దీన్, సుజావుద్దీన్, టౌఫీక్, హారూన్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం స్పందించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద అండర్ పాస్ నిర్మాణ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వీరవెల్లి, బండసోమారం, చందుపట్ల,రామచంద్రపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో ఈ నెల 20న నిర్వహించనున్న కలెక్టరేట్ ఎదుట ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మరిపల్లి రాములు, మాజీ సర్పంచ్ కస్తూరి భిక్షపతి, అంజయ్య, రాజు, గోపాల్, వెంకట్‌రెడ్డి, బీరప్ప, మైసయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వాలి

రాజాపేట : ఎకరంలోపు ఉన్న ప్రతీ రైతుకు రైతు భరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మాజీ మదర్‌డెయిరీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాశళ్ల ఉపేందర్, నాయకులు భాస్కర్ గౌడ్, జశ్వంత్, వీరేషం, రాజు, ఉపేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

పూర్తికావొచ్చిన మోడ్రన్ ధోబీఘాట్

- మోత్కూరులో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న మోడ్రన్ ధోబీఘాట్
- ఆధునిక యంత్రాలు అమర్చి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రజకులు


మోత్కూరులో పూర్తయిన మోడ్రన్ ధోబీఘాట్ భవనం

మోత్కూరు : రజకుల పనిని సులభతరం చేసేందుకు గత ప్రభుత్వం మున్సిపాలిటీల పరిధిలో ఆధునిక ధోబీఘాట్‌ల నిర్మాణాలకు నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా మోత్కూరు పట్టణంలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన మోడ్రన్ ధోబీఘాట్ నిర్మాణం పనులు పూర్తికావొచ్చాయి. ఎలక్ట్రిషియన్, బండల పనులు చేయాల్సి ఉంది. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్మిస్తున్న ధోబీఘాట్ పనులకు 2023లో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. మోడ్రన్ ధోబీఘాట్ భవన నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తికాగా రూ.50 లక్షలతో ఆధునాతన విధానంలో ఉతికే యంత్రాలు, ఉతికిన వాటిని ఆరబెట్టే యంత్రాలు, తరువాత ఇస్త్రీ చేసి పెట్టే యంత్రాలను అమర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే ధోబీఘాట్ అందుబాటులోకి రానుంది. ఒకప్పుడు రజకులు దుస్తులు పట్టుకుని చెరువులు, కుంటల వైపు వెళ్లేవారు మోడ్రన్ ధోబీఘాట్ అందుబాటులోకి వస్తే ఆ బాధలు తప్పనుడడంతో రజకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



మోడ్రన్ ధోబీఘాట్ నిర్మాణ పనులను పూర్తి చేసి త్వరగా వినియోగంలోకి తీసుకురావాలి. భవన నిర్మాణ పనులు పూర్తియినందున యంత్రాలను ఏర్పాటు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలి. మోడ్రన్ ధోబీఘాట్ అందుబాటులోకి వస్తే రజకుల ఇబ్బందులు తప్పనున్నాయి.

–కూనంపల్లి సోమనర్సయ్య, మోత్కూరు

త్వరలో యంత్రాల ఏర్పాటు



మోడ్రన్ ధోబీ ఘాట్‌లో అతి త్వరలో ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేస్తాం. భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మైనర్ పనులు మాత్రమే మిగిలాయి. పూర్తి స్థాయిలో ధోబీ ఘాట్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అప్పగిస్తాం.

– సి.శ్రీకాంత్, కమిషనర్

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న పద్మబ్రాహ్మణులు

రామన్నపేట : హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పద్మబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగశాస్త్రి అన్నారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన పద్మబ్రాహ్మణ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పద్మబ్రాహ్మణుల సంఘాలకు భవనాలను నిర్మించాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యతను కల్పించాలన్నారు. అనంతరం శ్రీ విశ్వవసునామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అవిరేని కృష్ణశాస్త్రి, ఉపాధ్యక్షుడు కొంగరి నరసింహశాస్త్రి, కర్నాటి నరేందర్, వెంకటేశం, అయిటిపాముల భీమయ్య, రామదాసు, రాపోలు అరుణ, అయోధ్య, లింగస్వామి, యాదగిరి, రచ్చ యాదగిరి, వెంకటేశం, నాగభూషణం, భాస్కర్, నారాయణ,మహేష్, విఘ్నేశ్వర్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఫిబ్రవరి 5న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్ అన్నారు. సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని ఆదివారం స్థానిక జిల్లా కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాజరైన పాలడుగు భాస్కర్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్న తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు , జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, బోడ భాగ్య పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి


చౌటుప్పల్ : తంగడపల్లిలో సర్వే వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్ : సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆదివారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికకు ఎలాంటి విధానాన్ని అవలంబిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మలరామారం : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న సంక్షేమ పథకాల సర్వేను ఆదివారం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఆర్ఐలు వెంకట్ రెడ్డి, నరేష్, సర్వేయర్ శ్రీనివాస్, ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓలు మౌనిక రెడ్డి, వెంకటేష్ ఉన్నారు.

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అరూర్, రెడ్లరేపాక గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. వివరాల నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఏపీఓ కేదారీశ్వర్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

బీబీనగర్: రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. బీబీనగర్, కొండమడుగు గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఆదివారం ఆయన పరిశీలించారు. రేషన్ కార్డుల లిస్ట్‌లో పేర్లు రాని వారు ఆందోళన చెందొద్దని తిరిగి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సాగు యోగ్యం కానీ భూములను గుర్తించి రైతు భరోసా పథకం నుంచి తొలగిస్తామన్నారు. ఆయన వెంట ప్రత్యేకాధికారి సుభాషిణి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం, కాచారం, చొల్లేరు గ్రామాల్లో రైతు భరోసా సర్వేను అధికారులు ఆదివారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్ఐలు విజయసింహారెడ్డి, శ్రీకాంత్, ఏఈవోలు ప్రణయ్, విరణ్ పాల్గొన్నారు.


బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, ఆర్డీఓ


వలిగొండ : మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పూజారి కుమార స్వామి

ఆలేరురూరల్ : కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత సంఘం మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న కలెక్టరేట్ ఎదుట కల్లు గీత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిట్టి శంకర్, నల్లమాస తులసయ్య, బొమ్మకంటి బాలరాజు, లక్ష్మీనారాయణ, రాజయ్య, నరసింహ, అంజయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భూదాన్‌పోచంపల్లి: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


చౌటుప్పల్ : ఆనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సుమతి, శారద, సంధ్యారాణి,శ్రీనివాస్‌రెడ్డి, ఎంఏ షరీఫ్, బాసాల శ్రీనివాస్‌చారి, జ్ఞానకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మానస, వరలక్ష్మి, రమ్య, బి.శోభ, నవత, సునంద, హేమలత, సరస్వతి, శ్యామల, లలిత, భాగ్యలక్ష్మి, స్వప్న, మహేశ్వరీ, స్రవంతి, సఫియా సుల్తానా, భాగ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984–85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పగడాల రాంబాబు, తిరునగిరి శ్రీనివాస్, పల్లా మహేందర్‌రెడ్డి, బజ్జూరి రవీందర్, చొల్లేటి కనుకభూషనం, ఉప్పలయ్య, పడిగెల రాజేశ్వర్, సముద్రాల శ్రీనివాస్, కటకం సుభాష్, చిట్టిమిల్ల భాస్కర్, ఎండి అబ్దుల్, రమేష్, పద్మలత, పద్మ, అనురాధ, విజయ, లక్ష్మి, ఇందిరా, రాజేశ్వర్‌రెడ్డి, రాములు, మల్లయ్య పాల్గొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంపత్, ఉప్పలయ్య, బాలరాజు, బేతి కృష్ణ, పోరెడ్డి శ్రీనివాస్, రమేష్ పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1990–91 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మారూపాక ఆంజనేయులు, పంతంగి రంగారావు. ధనుంజయ్య, ఊడుగు ఊషయ్య, బాతరాజు అంజయ్య, గిర్దవార్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981–82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్, భాస్కర్‌రావు, కృష్ణమూర్తి, విద్యార్థులు ఉప్పలంచి సత్యనారాయణ గుప్త, కొమ్మారెడ్డి నాగేందర్‌రెడ్డి, పన్నాల అనంతరెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, శివయ్య పాల్గొన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2008–09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పుష్పలత, రమేష్, వెంకట్, రమేష్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు ప్రమీల, నవ్య, భాగ్యలక్ష్మి, జయ, మత్స్యగిరి, శ్రీశైలం, వెంకట్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2000–2021 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుమార్, సత్యనారాయణ, సురేష్, నవీన్, లావణ్య, సునిల్, ఉమారాణి, శబాన, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు




మోటకొండూర్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు


మోటకొండూర్ : ముత్తిరెడ్డి గూడెంలో..


బీబీనగర్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

హామీల అమలులో విఫలం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

గుండాల : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వనమోజు సందీప్ కృష్ణ, వస్తాకొండూర్ గ్రామానికి చెందిన గనగాని వందగిరి కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, నాయకులు కె.రాములు, సోమన్న, పూర్ణచంద్, రంజిత్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజు, భిక్షం, సాయి, వెంకటయ్య, సురేష్‌రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోత్నక్ రోజాకు పలువురి నివాళి

భువనగిరిటౌన్ : పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి రోజా అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం రోజా మృతదేహాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీసీ కమిషన్ మెంబర్లు రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరికరి ప్రీతం, ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంట్ కన్వీనర్ క్యామ మల్లేష్ , మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్దాసు యాదగిరికి..

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన ఇందిరా మెమొరియల్ ట్రస్ట్ చైర్మన్ గర్దాసు శ్రీనివాస్, వేణుగోపాల్ తండ్రి యాదగిరి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం మాజీ ఎంపీ, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం యాదగిరి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పూస బాలనర్సింహ, బాలకిషన్, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, ఎండీ రెహాన్, ఎండీ అక్రం, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, పెద్దగోని వెంకటేశం, మందడి గోపాల్‌రెడ్డి, జెల్ల వెంకటేశం, మల్లం మల్లేశం, వెంకటేశం పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

అడ్డగూడూరు : మండలంలోని బొడ్డుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రజిత నర్సిరెడ్డి మాతృమూర్తి యంపల్ల అనసూర్య ఇటీవల మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, సత్యం గౌడ్, అథోని తదితరులు పాల్గొన్నారు.

మహా సభల పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరుగనున్న సీపీఎం 4వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు వనం శాంతికుమార్ కోరారు. మండలంలో పాటిమట్ల గ్రామంలో మహా సభలకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, కురుమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, చిప్పలపల్లి మల్లమ్మ, ఎల్లారెడ్డి, అంజిరెడ్డి, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. వలిగొండ –కాటేపల్లి వరకు రూ.33 కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు పనుల శంకుస్థాపనకు అనువైన ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఈ నెల 26 ప్రారంభించనునఉట్ల తెలిపారు. ఈనెల 21న నిర్వహించనున్న వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, తుమ్మల యుగంధర్ రెడ్డి, కుంభం వెంకటపాపి రెడ్డి,బెలిద నాగేశ్వర్, చిలుగురి సతి రెడ్డి, పలుసం సతీష్,చెరకు శివయ్య, బత్తిని సహదేవ్, గరిసె రవి, ఉలిపే మల్లేశం, కంకల కిష్టయ్య, బుగ్గ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.


బీబీనగర్ : బాధిత కుటుంబానికి చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం అండ

బీబీనగర్: ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జిల్లా ఫొటోగ్రాఫర్ల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఫోటో గ్రాఫర్ సృష్టికర్త డాగురె చిత్రపటానికి నివాళులర్పించారు. రామన్నపేటకు చెందిన ఫొటో గ్రాఫర్ మిర్యాల రామకృష్ణ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు ఫొటోగ్రాఫర్ల సంఘం నుంచి సమకూర్చిన రూ. 1లక్ష 60వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, కోశాధికారి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, పింగళిరెడ్డి, సత్తిరెడ్డి, ఫొటో గ్రాఫర్లు హరిరెడ్డి, దశరథ, నాగరాజు, జగదీష్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించాలి

రాజాపేట : తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి ఆ సంఘం మండల అధ్యక్షుడు మారోజు కుమారస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ, కోశాధికారి రంగ నరేష్, నాయకులు ఉద్యమకారులు ఆకిరెడ్డి నర్సింహులు, కాశళ్ల ఉపేందర్, సందిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సేవా రత్న పురస్కారాలు

మోత్కూరు : మిర్యాలగూడకు చెందిన జనయేత్రి ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ-పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ రక్త దాతల సేవలను గుర్తించి ఆదివారం ప్రశంసా పత్రాలు, సేవా రత్న పురస్కారాలు రాష్ట్రపతి అవార్డు గ్రహీత షాహిదాఖాన్ చేతుల మీదుగా అందజేశారు. మిత్రులతో కలిసి రక్త దానాలు, ఉచిత అంబులెన్సు, అనాథ, వృద్ధ మహిళలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు గుర్తించి ఈ సేవా పురస్కారం అందజేశారని ఆ సంస్థ వ్యవస్థాపకుడు నవీన్ తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మెండగుజ్జుల శ్రీశైలం, అధ్యక్షుడిగా పిల్లోటి మల్లప్ప, ఉపాధ్యక్షులుగా రమేష్, నాగరాజు, సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా జి.వీరేశం, సహాయ కార్యదర్శులుగా రుద్రయ్య, మల్లేష్, సోమయ్య, కోశాధికారిగా జలేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సురేష్, భాస్కర్, శివను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంకశాల సోమేశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కడపల సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు జీలుగు అడివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి మల్లప్పలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటి లింగం, భద్రయ్య, నాగన్న, సాంబయ్య, నాగరాజు, రాజు, సాయి, ఈశ్వర్ పాల్గొన్నారు.

బంజారా ఎంప్లాయీస్ ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న ఉద్యోగులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బంజారా ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు, నూతనంగా ఉద్యోగంలోకి చేరిన గిరిజన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ ప్రేమ్‌సింగ్, వాంకుడోత్ సురేష్‌నాయక్, సురేష్ నాయక్, ఆంగోత్ మధునాయక్, మోహన్‌నాయక్, శంకర్‌నాయక్, బన్సిలాల్, కొర్ర జగ్రాం, ఉదావత్ లచ్చిరాం భాగ్యనాయక్, అంగోట్ బద్యానాయక్ పాల్గొన్నారు.